# మేఘం వర్షించింది!



**బయట** ఉరుములు, మెరుపులతో కుంభ వృష్టిగా వాన కురుస్తున్నది. అగ్నికి ఆజ్యంలా, ఈదురుగాలి దీనికి తోడైంది. సాధారణంగా అటువంటి వాతావరణంలో ఎవరూ బయటికి రావడానికి సాహసించరు. రాత్రి పది గంటలు దాటి ఉంటుంది.

గట్టిగా తలుపు చప్పుడు కావడంతో శాంతమ్మకు మెలకువ వచ్చింది. ఈ తుఫానులో, ఈవేళప్పుడు, నాకోసం ఎవరు వచ్చారా? — అని ఆశ్చర్యపడుతూ, లైటు వత్తి పెద్దదిచేసి, లేచి వెళ్ళి తలుపు తీసింది.

వానలో తడిసి, ముద్దయి, ఎదురుగా నిలబడి ఉన్న యువకుడిని చూడగానే ఆశ్చర్యంతో ఆమె నోట మాట రాలేదు.

"అమ్మా!" అని ఆ వచ్చిన యువకుడు అన్నాడు. "నిన్ను కాదని వెళ్ళి — అబ్బ! రెండేండ్లు పైగా అయింది. ఇక రాకుండా ఉండలేకపోయాను. రేపు పండుగ. మనం తిరిగి కలుసుకోడానికి ఇంతకన్నా మంచి సమయం ఇంకేముంటుంది?"

"అమ్మా!" ఎంత మధురమైన పిలుపు!

ఆ పిలుపు వినేసరికి శాంతమ్మ ప్రాణమార్గంలో అమృతం వర్షించినట్లయింది. ఒక సంతోషపు పొంగు వచ్చి ఆమెను ఆనందంలో ముంచివేసింది. తిరిగి ఎన్నాళ్లకు ఆమె ఆ మధురాతి మధురమైన పిలుపు వినగలిగింది! ఆమెకు ఇదంతా కలేమోనన్న అనుమానం కలిగింది. తన కండ్లే తనను మోసగిస్తున్నాయేమోనని కండ్లు నలుముకొని మరీ చూసింది. సందేహం లేదు. తన కొడుకే! ఎదురుగా నిలబడి "అమ్మా!" అని పిలుస్తున్నాడు. ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఆమె ఉత్సాహంతో చేతులు చాస్తూ అన్నది:

"వానలో తడిసిపోతున్నావు. లోపలకు రా, బాబూ!"

"ఉండమ్మా. బయట కారులో రాధ ఉన్నది. ఆమెనుకూడా తీసుకొని వస్తాను." రోడ్డుమీదకు వెళ్లుతూ అన్నాడు కృష్ణ.

ఉత్సాహంతో చాచిన శాంతమ్మ చేతులు అలాగే ప్రక్కలకు వాలిపోయాయి. రోడ్డు ప్రక్కన జలజలా ప్రవహిస్తున్న నీళ్ళు గోడకు తగిలి టక్కున ఆగిపోయాయి. శాంతమ్మలోని ఉత్సాహమంతా ఒక్కసారిగా అణగారిపోయింది. దూరాన ఎక్కడో పిడుగు పడింది. శాంతమ్మ గుండె కోపంతో భగ్గున మండింది.

"కృష్ణా!" ఆమె గట్టిగా అరిచింది.

కాని ఆ గాలివాన హోరులో ఆమె పిలుపు కృష్ణకు వినిపించనేలేదు.

"రాధ!" కసిగా అన్నది శాంతమ్మ. ఏమైనా సరే, తను ఆ రాధను ఇంట్లో అడుగు పెట్టనివ్వదు. ఎందుకు రానివ్వాలి? తన ఆశయాలకు, ఆశలకు అంకురార్పణ చేసినందుకా? తన గుండెల్లో ఆరని అగ్ని రగిల్చినందుకా? — తనలోనే అనుకొన్నది శాంతమ్మ.

కానీ రాధ రాకపోతే తన కొడుకు కృష్ణ మాత్రం లోపలకు వస్తాడా? రాకపోతే పోనీ! తనను కాదని ఎప్పుడైతే ఆ రాధ వెంట వెళ్లాడో, ఆనాడే వాడికీ, తనకూ ఉన్న అనుబంధం తీరిపోయింది. వాడు ఏమైపోతే తన కెందుకు? — తనను తాను సమాధానపరుచుకొన్నది శాంతమ్మ.

కాని, ఇంతలో విధాత సర్వోత్కృష్ట సృష్టి— ఆమె మాతృ హృదయం మేల్కొంది. తను అల్లారుముద్దుగా పెంచిన కొడుకు. ఈ గాలి వానలో కష్టపడడం ఆమె మాతృ హృదయం సహించలేకపోయింది. అందుచేతనే కనీసం వాళ్ల ఈ రాత్రికి ఉండటానికైనా ఏర్పాట్లు చేయడానికి — అయిష్టంగానే తలుపు తెరిచి లోనికి వెళ్లింది.

"ఫరవాలేదు రాధా, లోపలకు రా." ఇంట్లోకి వస్తూ అన్నాడు కృష్ణ.

నిరాడంబరంగా ఉన్న ఒక యువతి నెమ్మదిగా ఆ గదిలోనికి అడుగు పెట్టింది. ఆమెలో ఒక వింత అందం తొణికిసలాడుతున్నది. ఆమెను ఎవ్వరూ తిరస్కారభావంతో చూడలేరు.

ఎవరో, ఎక్కడో కష్టాలపాలైనారని విన్నంతమాత్రాన సానుభూతి చూపగల శక్తి ఏ కొలదిమంది మహాత్ములకో కాని అలవడదు. కనీసం స్వల్పమైన పరిచయం ఉన్నాసరే, ఎదుటివారి కష్టాలకు హృదయం ఆర్ద్రంకాని మనుషులు ఉండరేమో? అయినప్పుడు తనవారు కష్టపడుతూంటే కళ్ళుమూసుకొని ఊరోవడం సాధ్యమేనా?

నిష్కపటమై, శాంతిపూర్ణమైన ఆమె హృదయం, ఆమె కన్నులలో ప్రతిఫలిస్తున్నది.

"ఆ తడిసిన బట్టలు మార్చుకోండి." గదిలోనికి వస్తూ అన్నది శాంతమ్మ. రాధ వంక చూపులు మళ్లగానే ఆమె అన్నది:

"నీవు ... ... ..."

రాధ లజ్జాసహిత మధురమూర్తియై తలవంచుకు నిలబడింది.

"అవును, అమ్మా." కృష్ణ ఆనందంగా అన్నాడు. "రాధ తల్లి కాబోతున్నది. రెండు మూడు రోజులదాకా ఫర్వాలేదనీ, మరీ అవసరమైతే ప్రయాణం చెయ్యవచ్చుననీ డాక్టరు చెప్పింది. అందువల్ల ... ..."

"మీరు చెప్పేదేమీ నేను వినదలుచుకోలేదు." కృష్ణ మాటలను మధ్యలోనే త్రుంచివేస్తూ అన్నది శాంతమ్మ. "ఈ రాత్రికిమాత్రం మీరు ఇక్కడ ఉండవచ్చు. తెల్లవారగానే మీ దారి మీరు చూసుకోండి."

"అత్తయ్యా!" దీనంగా అన్నది రాధ. ఆమె పడుతున్న మానసిక వేదన అంతా ఆమె కండ్లలో సుడిగుండాలు కల్పించింది. ఆమె కండ్లు నీళ్లతో మిలమిలలాడటం శాంతమ్మ గమనించకపోలేదు.

"అమ్మా! రేపు పండుగ. పైగా నీవు నాయనమ్మవు కాబోతున్నావు. ఈ శుభ సమయంలోనైనా మమ్మల్ని క్షమిస్తావని..." దీనంగా అన్నాడు కృష్ణ.

"నీవు అలా అనుకొని ఉంటే పొరపాటు. రేపు ఉదయమే మీరు ఇక్కడినుండి వెళ్లుతున్నారు. అర్థమైందా?" లోపలకు వెళ్లుతూ దృఢస్వరంతో అన్నది శాంతమ్మ.

రాధ, కృష్ణ ఇద్దరూ ఆమె వెళ్లుతున్న వంకే దిగాలుపడి చూస్తూ నిలబడ్డారు. లోపలకు వెళ్లుతున్న శాంతమ్మకు వెనుకనుంచి విషాదభరితమైన రాధ నిట్టూర్పు వినిపించింది.

* * *

ప్రక్క గదిలో కృష్ణ వాళ్లూ పండుకొన్నట్లున్నారు. పండుకొన్నదన్నమాటే గాని శాంతమ్మకు నిద్ర పట్టలేదు. రకరకాల ఆలోచనలు, జ్ఞాపకాలు ఆమె బుర్రలో ప్రవేశించి రొదపెట్టసాగాయి. రెండేండ్లనాటి సంఘటన— ఆమె జీవితగమనాన్నే మార్చివేసిన సంఘటన

## పోరంకి కృష్ణరాజు

ఆమె కండ్లముందు మెదలసాగింది.

"ఈసారి సన్నింక ఏమి సాకు చెపుతావ్?" నాలుగు రోజులపాటు సెలవుపెట్టి, ఆస్తి వ్యవహారాలు చూసుకోడానికి ఇంటికి వచ్చిన కృష్ణతో అన్నది శాంతమ్మ. ఆమె మాటల్లో కోపం, స్థిరత్వం వెల్లడవుతున్నాయి. కృష్ణ మౌనం వహిస్తూ సమాధానాలిస్తున్నాడు.

"అవునురా. ఇన్నాళ్లూ ఇంజనీరింగు పూర్తి కావాలన్నావు. ఇప్పుడు ఉద్యోగంకూడా చేస్తున్నావు. ఇక నేను ఇష్టపడిన అమ్మాయిని నీవు వివాహం చేసుకొనితీరాలి. పాపం! రామయ్యగారు మళ్లీ మొన్న వచ్చి వెళ్లారు. ఆయనేమో నీమీద ఆశలు పెట్టుకొని కూర్చున్నాడు. పైగా, నేను ఆ పెద్దమనిషికి మాట ఇచ్చాను. అయినా, ఆ పిల్లకేం లోపం చెప్పు? అందానికి అందం ఉంది, చదువుకు చదువుంది. బోలెడంత ఆస్తి. ఒక్కతే కూతురు. అన్నిటినీ మించి వాళ్ల వంశం, సంప్రదాయం మంచివి. నువ్వు ఊ అన్నావంటే చాలు. మిగతా ఏర్పాట్లన్నీ మేము చూసుకొంటాము."

"ఇంత గ్రంథం జరిగినా నాకేమాత్రం తెలియదే! కనీసం నాతో సంప్రదించకుండా మాట ఎందు కిచ్చావు చెప్పు?"

"ఆ పిల్ల నీకు అన్నివిధాలా నచ్చుతుందనీ, పైగా నీవు నామాట కాదనవన్న నమ్మకం తోనూ యిచ్చాను. పోనీ, నీకు వీలైనప్పుడే, రెండు మూడు నెలలు ఆగి పెండ్లి చేసుకో."

"నేననేది అది కాదమ్మా. పెండ్లి చేసుకోడానికి నాకేమీ అభ్యంతరంలేదు. కానీ —"

"ఊ. కానీ —"

"కానీ, నేను రాధను పెండ్లి చేసుకొంటానమ్మా." చల్లగా అన్నాడు కృష్ణ.

"రాధ! ఎవరా రాధ? ఎవరి అమ్మాయి? వాళ్ల కులం, గోత్రం, వంశం, సంప్రదాయం, ఆస్తి పాస్తి—ఇవన్నీ విచారించావా?"

"నేను పెండ్లి చేసుకోబోయేది ఆమెనుగానీ, వీటన్నిటినీ కాదుగా? అమ్మా, మనిషంటే మనసూ, మాటా, హృదయం — అంతకన్నా ఇంకేవీ నాకు ముఖ్యమనిపించలేదు. రాధ మంచి హృదయమే ఆమె ఆస్తి. ఇక జాతి అంటావా? మనందరి జాతే. మానవజాతి."

"ఏవేవో మాట్లాడి, నన్ను మభ్యపెట్టడానికి ప్రయత్నించకు. ఆ అమ్మాయికి తల్లీ, తండ్రీ ఎవరూ లేరా? వాళ్ల కులీనులేనా?

"పాపం! తల్లితండ్రుల ప్రేమకు రాధ నోచుకోలేదమ్మా. పసిపాపగా ఉన్నప్పుడే ఎవరో

అర్ధరాత్రి అనాధ శరణాలయంలో వదిలి వెళ్లారు. అక్కడే పెరిగి పెద్దదయింది."

"సరి! సరి! అనామకురాలన్నమాట. ఆ కులంలేని పిల్లను నీవు పెండ్లాడటానికి నేనే మాత్రం అంగీకరించను."

"కులం! కులం! అంటావు. కులంలో

# మేఘం వర్షించింది!

ఏముందమ్మా? మొదట్లో మనుష్యులంతా ఒకటే. వాళ్లకు జాతి, వర్ణం, ఇలాటివేమీ లేవు. అందరిదీ ఒకటే జాతి. మానవజాతి. తర్వాత కల్పించుకొన్నవి ఈ వర్ణభేదాలు. మధ్యలో వచ్చినవాటిని మధ్యలోనే వదిలేస్తే తప్పేముందమ్మా? ఇహ ఆస్తి అంటావా, అది మనకు లేకపోతేగదా?"

"నువ్వెన్నయినా చెప్పు, అబ్బాయ్. నేను ఈ వివాహానికి ససేమిరా అంగీకరించను. నలుగురూ వాళ్లవైపులా వెక్కిరించరటరా? పదిమందిలోనూ ఇక మనం తలెత్తుకు తిరగ్గలమా?"

"అమ్మా! కొందరికి వెక్కిరించడం స్వభావం. దానికి పెద్ద కారణం కూడా అవసరం లేదు. అలా అందరినీ వెక్కిరిస్తూ తామేదో గొప్పవాళ్లమని అందరూ అనుకొంటారని వాళ్ల భ్రమ. కాని అలా వెక్కిరించే వాళ్లకే, ఏదో లోపం వస్తే నాలుగురూ, నాలుగు వైపులా జలగల్లా పట్టుకొని పీడిస్తారని మరచిపోకపోతే వాళ్లు ఇలా చెయ్యరు. శాంతంగా ఆలోచించమ్మా. ఎవరో పనిలేనివాళ్లు వెకి.







"కర్పగం"లో నటించి ప్రఖ్యాతి నందిన కొత్త తార కె. ఆర్. విజయ చిత్రం వున్న మా 400 గ్రాముల బహుమతి పెట్టె అన్ని పెద్ద దుకాణాలలో అమ్మకానికి లభించును.

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు – ఆం ప్ర.

ఉత్తర మైసూరు, తెలంగాణాలతో సహా మహారాష్ట్ర, గుజరాత్ స్టేట్లకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

బ్రిటన్ ట్రేడింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

మర్కెంటైల్ ఛేంబర్స్, గ్రాహం రోడ్డు, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి–1.

సబ్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్. బొల్లం భూమయ్య అండ్ కం., మంచేర్యాల్ • మెస్సర్స్. మదన్‌లాల్ సోహన్‌లాల్, కామారెడ్డి • మెస్సర్స్. మూసా అబ్దుల్లా సుమర్, నిజామాబాద్ • మెస్సర్స్. వరేంద్రుల శంకరయ్య అండ్ సన్స్, కొత్తగూడెం • మెస్సర్స్. శ్రీ విష్ణు కలర్ కం., వరంగల్.

ఏజంట్లు: మెస్సర్స్. ఇ. ఎ. గఫర్ అండ్ సన్స్, సిద్దియం బజార్, హైదరాబాద్ – ఆం. ప్ర.

రిస్తారని, నా కిష్టంలేని వివాహంచేసి, ఆ పచ్చే ఆవిడనూ, నన్నూ సహా శ్వాదీలుగా జీవించ మంటావా? ఇందువల్ల మనం తలవంచుకు తిరగ వలసిన పనిలేదమ్మా. గర్వంగా తలెత్తుకొనే తిరుగవచ్చు."

"పోనీ, నేను చెప్పిన అమ్మాయిని కాకపోతే మంచి సంప్రదాయం కలిగిన మన కులం అమ్మాయిని ఇంకెవరినన్నా చేసుకో. కానీ, ఈ రాధనుమాత్రం మరిచిపో."

"క్షమించమ్మా. నేను రాధకు అన్యాయం చేయలేను."

"అవునురా!" విస్మారంగా అన్నది శాంతమ్మ. "నిన్నగాక మొన్న పరిచయం అయిన ఆ రాధను మరిచిపోలేవు. నిన్ను నవ మాసాలు మోసి, కని, పెంచి తల్లినీ తండ్రినీ అయి కంటికి రెప్పలా కాపాడి, నీకోసం జీవి స్తున్న నీ కన్నతల్లికి అన్యాయం చెయ్యగలవు!"

"కాదమ్మా. నేనెవరికీ అన్యాయం చేయ లేను. నాకు మీరిద్దరూ కావాలి."

"అన్నా, బువ్వా కావాలంటే కుదరదు కృష్ణా. నీకు తల్లిపట్ల గౌరవం, అభిమానం నీకుంటే నేను చెప్పిన మాట విను. లేదూ, నీకు ఆ రాధే ఎక్కువైతే దానిదగ్గరకే వెళ్ళు. నాకు కొడుకే లేడనుకొంటాను."

"అమ్మా —"

కృష్ణ రాధను పెండ్లి చేసుకోడంతో శాంతమ్మ గుండెల్లో రకరకాల స్వప్నం — రైలుబండి పట్టాలు తప్పింది. కోరికలనే పెట్టెలు చెల్లాచెదరయ్యాయి. ఆమె వేదన అంతా రాధమీద ద్వేషంగా ఘనీభవించింది. అందుచేతే రాధా, కృష్ణ తనను క్షమించి, తన దగ్గరకు వచ్చి ఉండమంటూ దీనంగా వ్రాసిన ఉత్తరాలకు కనీసం సమాధానమైనా వ్రాయలేదు. బ్రతకలేక చద్దామని, చావలేక బ్రతుకుతున్నది.

ఈ సంఘటన గుర్తుకు రాగానే, ఆమెకు రాధమీద ఉన్న ద్వేషం మరొక్కసారి ప్రజ్వ రిల్లింది. ఇక తను ఎవరిమీదా మమతలు పెంచు కోదు. శాంతమ్మ మనస్సులోనే నిశ్చయించు కొన్నది. తెల్లవారగానే కృష్ణవాళ్ళూ వెళ్ళి పోతారు. తను తన శేషజీవితం భగవంతుని చింతలో గడిపివేస్తుంది.

సంక్షుభితమైన ఆమె హృదయానికి ఈ ఆలోచన ప్రశాంతత నిచ్చింది. ఆమె ఇప్పుడు నిర్మమతలోని సంతృప్తిని అనుభవించింది. జ్వరం తగ్గిపోయినట్లు హాయిగా ఉంది శరీరం. మనస్సు అంతకన్నా తేలిగ్గా ఉంది. ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురుచూసింది. ఆ తరువాత ఆమెకు హాయిగా నిద్రపట్టేసింది.

"అమ్మా! అమ్మా!" శాంతమ్మను తట్టి లేపుతూ అన్నాడు కృష్ణ. అతని కంఠస్వరంలో ఆత్రుత, భయం రెండూ పెనవేసుకొని ఉన్నాయి. "త్వరగా ఆ గదిలోకి వెళ్ళమ్మా. రాధ నొప్పులు పడుతోంది."



"నాప్పులా!" బర్ధకంగా , అవలిస్తూ అన్నది శాంతమ్మ. "రెండు మూడు రోజుల దాకా ఫరవాలేదని డాక్టరు చెప్పిందన్నావుగా?"

"ఏమోనమ్మా. త్వరగా ఆ గదిలోకి వెళ్లి ఏంచేయాలో చూడమ్మా. రాధ చాలా కష్టపడి పోతోంది. వెళ్లి సహాయం చెయ్యమ్మా."

"నా సహాయం లేకుండానే పెండ్లి చేసుకొన్నారుగా? దీనికిమాత్రం నా సహాయం దేనికి? సహాయం చెయ్యాలంట, సహాయం! ఎందుకు? నా కొడుకును నాకు కాకుండా చేసి నందుకా?" విస్మారంగా అన్నది శాంతమ్మ.

కృష్ణ తల్లి మాటలకు బిత్తరపోయి ఆమె కండ్లలోకి దీనంగా చూస్తూ "అవతల మనిషి

# మేఘం వర్షించింది!

అంత బాధపడుతుంటే ఇప్పుడా, అమ్మా, నీవు విస్మారాలాడేది? నీవు అమె దగ్గరకు వెళ్లమ్మా. నేవెళ్లి ఎవరైనా డాక్టరును తీసుకొస్తాను" అన్నాడు.

"ఈ పల్లెటూళ్ళో నీకు డాక్టరు కాదుగదా కనీసం మంత్రసానికూడా దొరకదు. ఈ గాలి వానకు రోడ్డు పూర్తిగా పాడై ఉంటుంది. నీవు కారులో పట్నం వెళ్లడానికి వీలుపడదు." నిశ్చింతగా అన్నది శాంతమ్మ.

"అమ్మా! నీవు రాధ కింత శిక్ష విధించడం న్యాయంకాదు. కోడలుగా కాక పోయినా, కనీసం తోడి స్త్రీగానైనా నీవామెకు సహాయపడలేవా?"

అతని కంఠస్వరంలో వ్యక్తమైన బాధకు మరొకప్పుడైతే ఆమె ద్రవించిపోయేదే. కాని ఇప్పుడుమాత్రం అలా జరుగలేదు. ఆమె మరింత గాంభీర్యం దాల్చింది.

సహజంగా ఆమెది చాల మెత్తని హృదయం. కాని రాధమీద ద్వేషభావంతో ఆమె విషయంలో జాలి చూపలేకపోతున్నది. కాని ఆమె హృదయం లోని ప్రేమవాహిని ఇంకా పూర్తిగా ఎండిపో లేదు. రాధ బాధతో మూలిగినపుడెల్లా శాంతమ్మ బాధపడలేకుండా ఉండలేకపోతున్నది.

ఆమె మనస్సు ప్రవాహోత్తమైన పూదోట లాగా ఆందోళన చేయసాగింది. మనస్సు రాయి చేసుకొని కూర్చోలేకపోతున్నది. అల్లాగని ఆమెకు రాధమీదనున్న ద్వేషభావాన్ని అణగార్చేందుకు ఆమె దగ్గర ఎలాంటి అంకుశమూ లేదు.

పాపం! ఈ విషమ పరిస్థితులలో ఏమి చేయాలో కృష్ణకు తోచడంలేదు. అతని ముఖంలో ఆరిపోబోతున్న దీపకళికమల్లే మలిన కాంతులు వ్యాపించి ఉన్నాయి. కాలుగాలిన పిల్లిలా రాధ దగ్గరకు, తల్లి దగ్గరకు తిరుగ సాగాడు. అక్కడ రాధ విలవిలలాడితే ఇతడు గిలగిలలాడిపోతున్నాడు. ఆమె ఏమాత్రం బాధ పడినా అది ఇతన్నికూడా బాధిస్తున్నది. అవును! వారి శరీరాలు వేరైనా ఆత్మలుమాత్రం ఒక్కటే.

కొడుకు పరిస్థితి చూసి శాంతమ్మ తల్ల డిల్లిపోసాగింది. అవును, మరి! ఆ శరీరంలోని శరీరమాయె. అతనిలో ప్రవహిస్తున్న రక్తమే ఆమెలోనూ ప్రవహిస్తున్నది. అతని హృదయం లోని తహ తహ ఆమె గుండెల్లో ప్రతిధ్వనించ సాగింది. ఆమె కళ్లలోకి జాలీ, ప్రేమా, అను కంపా ఉబికి ఉబికి రాసాగాయి.

ఆమె ఆత్మసాక్షి ఆమెను నిలదీసి అడిగిన ట్లనిపించింది. 'మానవత్వం నీలో మచ్చుకైనా లేకుండాపోయిందే? నీ గుండె ఇలా రాతిబండలాగ మారిపోయిందే? తోటి వ్యక్తి ఎంత అపరాధి అయినా, అతడితోపాటు, దుఃఖంలో పాల్గొని, జాలి కలిగి ఉండటం మనుష్యుడై పుట్టిన ప్రతివాని కర్తవ్యం. అయినా వాళ్లు చేసిన అపరాధమేముంది? వాళ్లు ఇష్టమైన వివాహం చేసుకోడమేనా! నీ మాట కాదని, తాను కోరిన అమ్మాయిని వివాహమాడినంత మాత్రాన నీ కొడుకు పరాయివాడైపోతాడా? జీవిత చరమ దశలో, యువకుడైన నీ కొడుకును అర్థం చేసుకోలేక నన్ను ఒంటరిదాన్ని చేశాడని కిన్ను రాలి వవుతావెందుకు? లోకం మారిపోతున్నది. దానితోపాటే పద్ధతులు మారుతున్నాయి. వాటితోపాటే నీవు మారాలి. కనీసం మారు తున్నవాళ్లను మారనివ్వాలి. లేకపోతే ఫలితం

(తరువాయి 57 వ పేజీలో)


కీళ్ళ నొప్పిని
పోగొట్టుకోండి ఇదుగో
అమృతాంజనము

శమును కలిగించే 10 రకాల ఔషధాలు చేరి ఉండడంచేత అమృతాంజన్ అమోఘమైన బాధ నివారిణి. అతి నాజూకుగా ఉపయోగించు కోవచ్చు కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ల కీర్తిపొందిన నమ్మకమైన ఇంటిమందు. అమృతాంజన్ కండల నొప్పు లు, బెణుకు, తలనొప్పి, గుండె జలుబు ఇతర నొప్పులు జలుబులు బాధలకు ఎంతో అమోఘమైనది. సంసార తాపత్రయాలు వాతావరణపు మార్పులు నొప్పులు, జలుబులు ఇతర బాధలు కలిగిస్తాయి. అవసరానికి అను వుగా ఒక అమృతాంజన్ సీసా ఉంచండి.


అమృతాంజన్ 10 రకాల
ఔషధాలు చేరిన మందు




అమృతాంజన్ ప్రత్యేకంగా అట్టపెట్టెలో వస్తుంది.
సీసా 'అలూ' క్యాప్‌తో సీలుచేసి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ
WT-AM-220



పట్టణ పరిసరాలు  ఫోటో—'భరద్వాజ' (మద్రాసు-18)

# మేఘం వర్షించింది!

( 8 వ పేజీ తరువాయి)

ఇదే. అపార్థాలు, ఆక్రోశాలు. కడకు అదో గతులు.

'మనుష్యుల నిస్సహాయ స్థితిని ఆధారంగా చేసుకొని వాళ్లను సాధింపబూనడంకన్నా ఘోర పాపం ఇంకేముంది? పోనీ, వాళ్లను కష్టపెడుతూ నీవు ఆనందిస్తున్నావా అంటే, అదీ లేదు. ఇతరులను దుఃఖపెడుతూ నీవూ దుఃఖపడడం చాలా దుఃఖకరమైన విషయం. అబ్బ! నీవు ఎంత కఠినాత్మురాలివైపోయావు! కన్నబిడ్డ కష్టమాలోచించలేని నీ పూజలూ, పునస్కారాలూ ఎందుకు? ఛీ! ఆమాత్రం సంస్కారం లేకపోయిందే నీ హృదయానికి?' ఆమె ఆత్మసాక్షి చీవాట్లు పెట్టింది. కృష్ణ మాటలతో ఆమె తిరిగి ఈ లోకంలోనికి వచ్చింది.

"రాధ పడుతున్న బాధ చూస్తూ, నేను సహించలేను. ఏమైనాసరే! నేను పట్నం వెళ్లి డాక్టరును తీసుకొస్తాను. కాని ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకో, అమ్మా. రాధకు నీవంటే ఎంత ప్రేమా, గౌరవం ఉన్నవో నీకు తెలియదు. అసలు రాధ బలవంతంమీద ఈ పరిస్థితిలో కూడా నీ దగ్గరకు వచ్చాము. నీవు తప్పక ఆదరిస్తావని నమ్మినందుకు ఆమెకు మంచి శాస్తి చేశావు! ఆమె మీదనున్న ద్వేషాన్నంతా ప్రక్కకు నెట్టి, ఒక్కసారి హృదయపూర్వకంగా ఆలోచించు. రాధ అమృత హృదయం నీవు తెలుసుకొన్ననాడు, ఆమెనిలా క్షోభపెట్టినందుకు నీ హృదయం తప్పక క్షోభిస్తుంది. ఇహ నే వెళ్లివస్తాను." బయటకు వెళ్తూ అన్నాడు కృష్ణ.

దీనితో శాంతమ్మ హృదయం సూర్య రశ్మిలో పెట్టిన మంచుగడ్డలా కరిగిపోసాగింది. ఆమె ప్రవర్తనకు ఆమే సిగ్గుపడసాగింది. ఆమె గాంభీర్యమంతా అదృశ్యమైపోయింది. కాలే పువ్వొత్తులనుండి రాలే పువ్వుల్లా ఆమె కన్నుల నుండి కన్నీటికణాలు క్రిందకు రాలసాగాయి. ఆమె హృదయంలోని ప్రేమప్రవాహం రెట్టింపు వేగంతో కట్టలు తెంచుకొని ప్రవహించసాగింది. కూర్చున్న చోటునుంచి త్వరగా లేస్తూ ఆమె అన్నది:

"ఆగు, కృష్ణా! భయపడకు, నాయనా. అంతా సవ్యంగానే జరిగిపోతుంది."

"అమ్మా! మమ్మల్ని రక్షించావమ్మా." ఆనందంతో తల్లి కాళ్లకు నమస్కరిస్తూ అన్నాడు కృష్ణ.

*　　*　　*　　*

శాంతమ్మగారిని చూడగానే రాధ మొగం సూర్యోదయాన పంకజం పొందే వికాసాన్ని పొందింది. ఆమె హృదయంలో జనించిన ఆనందం ఆమె కళ్లలో మిలమిల మెరిసింది. అలసటతోకూడిన చిరునవ్వు ఆమె పెదాలమీద నాట్యమాడింది. ఆ ఎలనవ్వు వెలుగు సోకిన శాంతమ్మ హృదయం నవనీత సదృశమైపోయింది. రాధమీద మిగిలి ఉన్న ద్వేషభావమేదైనా ఉంటే, ఇప్పుడదికూడా మాయమైంది. చిరునవ్వులో అంత మహత్తు ఉన్నది.

"అత్తయ్యా! తల్లి తన బిడ్డకోసం ఎంత కష్టపడుతుంది! మీరు కూడా వారికోసం ఎంతో కష్టపడి ఉంటారు. నేను మీ బిడ్డలాంటి దానిని. నన్ను క్షమించండి." నెమ్మదిగా అన్నది రాధ.

"ఇందులో నీ తప్పేముందమ్మా? నీవేమీ బాధపడకు. అంతా సవ్యంగానే జరిగిపోతుంది. ఇప్పుడు నీకెలా ఉందమ్మా?" ప్రేమతో అన్నది శాంతమ్మ.

"అత్తయ్యా! మీరు వచ్చారు. ఇంక నాకేమీ భయంలేదు."

*　　*　　*

మరునాడు ఉదయం రాధ మంచంమీద కూర్చొని పాపడిని జోకొడుతున్నది. ప్రక్కనే కృష్ణ కూర్చొని ఉన్నాడు. రాధ ఇప్పుడు మాతృమూర్తి. ఆమె కన్నులలో సంతోషం, సంతృప్తి కలిసి మెరిసిపోతున్నాయి. ఆమెలో మాతృవాత్సల్యం పాలపొంగులా తొణికిసలాడుతున్నది. ఆ పసిపాప స్పర్శతో ఆమె ఇదివరకెన్నడూ పొందని ఒక క్రొత్త అనుభూతి పొందుతూ, ఏవో లోకాల్లో విహరిస్తున్నది.

నిశ్శబ్దంగా ఆ గదిలో అడుగుపెట్టిన శాంతమ్మ చూచి ఆనందంతో పొంగిపోయింది. ప్రేమతో ఆ చిన్నారి పాపడిని ఎత్తుకొని హృదయానికి హత్తుకొంది. ఆ మాతృమూర్తి చల్లని చూపులు మనుమనిపై ప్రసరించినవి. కోడలి చెక్కిళ్లను తాకి, కొడుకు ముఖంపై పడి మిల మిల మెరసినవి. ఆ గదిలో ఆనందం వెల్లివిరిసింది. శాంతమ్మ సుహృదయంలోని మేఘం అందరిమీద పూలవర్షం కురిపించింది. ★